పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 సోమవారం 02- 03 - 2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

# నేటి తరానికి స్ఫూర్తినిచ్చేలా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావాలి

## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం

"భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదవడం మా అదృష్టంగా విద్యార్థులు భావించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు.

ఖమ్మం జిల్లా మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం 48వ వార్షిక సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



"భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదవడం మా అదృష్టంగా విద్యార్థులు భావించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం 48వ వార్షిక సమ్మేళనానికి ఆయన మిగతా 2లో

రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి

## అభ్యర్థులు బరిలోకి దిగబోతున్నారు



బీఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేసి.. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతున్నట్లు జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో వచ్చిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా వారు పోటీ చేయలేదు. కానీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం కవిత అనుచరులు పలు మున్సిపాలిటీల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

బీఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేసి.. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతున్నట్లు జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన మిగతా 2లో

# రుణ మొత్తంలో 70% దాకా కేంద్రమే గ్యారంటీగా ఉంటుంది.

## అప్పు తెస్తే కేంద్రం సాయం!

చిన్న పట్టణాలకు రూ.5,000 కోట్ల నిధి

నగరాలు, పట్టణాలను ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్లుగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది.

పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, వాటి అభివృద్ధి కోసం అర్బన్ చాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ఏర్పాటు చేసింది



నగరాలు, పట్టణాలను ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్లుగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, మిగతా 2లో

# యూట్యూబర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి



- మేడారం జాతరలో కర్నూలుకు చెందిన చిరువ్యాపారి వలీని లక్ష్యంగా చేసుకుని వేధించిన యూట్యూబర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.
- ఈ ఘటనపై ఆయన తీవ్రంగా స్పందిస్తూ తెలంగాణ పోలీసులకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మేడారం జాతరలో కర్నూలుకు చెందిన చిరువ్యాపారి వలీని లక్ష్యంగా చేసుకుని వేధించిన యూట్యూబర్లపై మిగతా 2లో

# మేము అనుకున్నన్ని రాలేదు... కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే

## బీఆర్ఎస్ నేతలను కిడ్నాప్ చేస్తున్నారు: కేటీఆర్

## జైల్లో పెట్టినా భయపడేది లేదు

## 30కి పైగా మున్సిపాలిటీలు వస్తాయని అనుకున్నాము

హంగ్ వచ్చిన ప్రాంతాల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని వ్యాఖ్య

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన ప్రతిచోటా కాంగ్రెస్ అరాచకాలు సృష్టిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

కొన్ని చోట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లను బెదిరిస్తున్నారని, కిడ్నాప్ చేస్తున్నారని ఆరోపించారు.

హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కాంగ్రెస్. సీపీఐ అలయెన్స్‌లో ఉన్నాయని సింగరేణిలో కొన్నిచోట్ల బీజేపీ, సీపీఐ సైతం కలిసి పనిచేస్తున్నాయని కేటీఆర్ తెలిపారు.

సింగరేణిలో జరుగుతున్న దోపిడిని అరికట్టడానికే కొన్నిచోట్ల సీపీఐకి మద్దతిచ్చామన్నారు.

సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై ఎట్టిపరిస్థితుల్లో బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30కి పైగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని తాము అంచనా వేశామని... కానీ తుది ఫలితాల్లో ఆ సంఖ్య కొంత మేర తగ్గిందని ఆయన తెలిపారు.

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన ప్రతిచోటా కాంగ్రెస్ అరాచకాలు సృష్టిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.కొన్ని చోట్ల మిగతా 2లో

# కరీంనగర్ మేయర్ పోటీలో ఉన్నాం



- కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో 30 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ కే మేయర్ పీఠం దక్కుతుందని అంతా భావించారు.కానీ చివరి నిమిషంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి.
- ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో 30 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ కే మేయర్ పీఠం దక్కుతుందని అంతా భావించారు.కానీ చివరి నిమిషంలో మిగతా 2లో

# గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నాను

ఏదో ఒక గ్రహంపై గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నానని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు.



ఏదో ఒక గ్రహంపై గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నానని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు. మిగతా 2లో

# "పెంచుతోంది పొట్టను మాత్రమే.. సైన్యాన్ని కాదు"

సైన్యాన్ని పెంచాల్సింది పోయి..

హంగేరీ వైఖరిపై ఉక్రెయిన్ గుర్రు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగో ఏట అడుగు పెడుతున్నా.. శాంతి దిశగా అడుగులు పడటం లేదు సరికదా దేశాధినేతల మధ్య మాటల యుద్ధం శృతిమించుతోంది.



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగో ఏట అడుగు పెడుతున్నా.. శాంతి దిశగా అడుగులు పడటం లేదు సరికదా దేశాధినేతల మధ్య మాటల యుద్ధం శృతిమించుతోంది.రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత సన్నిహితుడిగా మిగతా 2లో

# బంగ్లా కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం!

బంగ్లాదేశ్‌లో కొలువుదీరనున్న బీఎన్‌పీ నూతన ప్రభుత్వం

ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం పంపనున్న బీఎన్‌పీ



బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. తారిఖ్ రెహమాన్ నేతృత్వంలో మిగతా 2లో

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో ఎంఐఎం అక్రమ సంబంధం



- కాంగ్రెస్ హామీల సంగతి చూస్తా
- మోదీ పాలన, కార్యకర్తల కష్టంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలుచుకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పేర్కొన్నారు.
- అద్భుతమైన తీర్పు ఇచ్చిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.
- ఇండిపెండెంట్లు కూడా చేరడంతో మ్యాజిక్ ఫిగర్ దాటిందన్నారు.

మోదీ పాలన, కార్యకర్తల కష్టంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలుచుకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పేర్కొన్నారు.ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ అద్భుతమైన తీర్పు ఇచ్చిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో

# దళితుడిని అధ్యక్షా అని పిలిచేలా చేశా

## 'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే..!

## తన వ్యాఖ్యలను వక్రీకరించారు

## తానెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదు

## గెలుపు, ఓటములకు బాధ్యత తీసుకుంటాననే అలా చెప్పాను

'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు

'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు.

ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు.

దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు

నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు.

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణకు దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ తప్పాడు. కానీ తాము అలా చేయలేదు.

'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇటీవల విలేకరులతో పిచ్చాపాటిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు.దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను

నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు. ప్రజలు తమకు సేవ చేయడానికి ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు



ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు. గెలుపు, ఓటమి అన్నింటికీ తానే మిగతా 2లో

# బీఆర్ఎస్ హాయంలో పండుగలకు పూర్వ వైభవం



- బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే పండుగలకు పూర్వ వైభవం వచ్చిందని, పండుగలకు పూర్వవైభావాన్ని తెచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పేర్కొన్నారు.
- మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగాధర మండలం కోట్లనరసింహులపల్లి లోని ఎరుకల నాంచారీశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు.
- ఆలయ పురోహితులు, నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. మిగతా 2లో

## గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నాను

తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన, ఏలియన్స్‌ను ఏరియా 51లో అమెరికా నిర్బంధించిందనే విమర్శలను ఖండించారు.ఆ ఊహాగానాల్లో ఎలాంటి నిజం లేదని అన్నారు. దీనిని నిరూపించడానికి ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. దశాబ్దం క్రితం యూఎస్ ఎయిర్ ఫోర్స్ రీపర్ డ్రోన్లు సేకరించిన రాడార్ రికార్డింగ్‌లలో మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాలపై అసాధారణ జీవుల ఉనికి కనిపించిందని పలు నివేదికలు సూచిస్తున్నాయి.దీనిపై కూడా ఒబామా స్పందించారు. గ్రహాంతర వాసుల ఉనికికి సంబంధించిన పలు రికార్డులు అమెరికా ప్రభుత్వం వద్ద ఉన్నట్లు తాను అధికారంలో ఉన్న సమయంలో కూడా సమాచారం లేదని అన్నారు. అమెరికాలోని నెవాడలో ఉన్న 'ఏరియా 51' అత్యంత రహస్య ప్రాంతం. ఇక్కడ అమెరికా సైన్యం, శాస్త్రవేత్తలు, ఆయుధాలు సహా పలు రకాల సాంకేతికతలను పరీక్షిస్తారు. సైనిక శిక్షణ కూడా ఇస్తారు. ఈ స్థావరాన్ని 1955లలో ఏర్పాటు చేశారు. నెవాడ ప్రాంతంలో 200 కిలోమీటర్ల విస్తీర్ణంలో 'ఏరియా 51' ఉంది.

## "పెంచుతోంది పొట్టను మాత్రమే.. సైన్యాన్ని కాదు"

పేరొందిన హంగేరీ ప్రధాని విక్టర్ ఓర్బన్‌పై ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓర్బన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతూ.. ఆయన్ను వ్యక్తిగతంగా దూషించడం ఇప్పుడు అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా హంగేరి ప్రధాని సైన్యాన్ని పెంచడానికి బదులుగా పొట్టను మాత్రమే పెంచుతున్నారన్నారు.ఐరోపా దేశాల రక్షణను పణంగా పెట్టి ఓర్బన్ తన దేశీయ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని జెలెన్‌స్కీ ధ్వజమెత్తారు. "ఒకవైపు ఉక్రెయిన్ ప్రాణాలొడ్డి రష్యాను అడ్డుకుంటుంటే.. పొరుగున ఉన్న హంగేరీ మాత్రం సహాయం చేయడానికి నిరాకరిస్తోంది. విక్టర్ ఓర్బన్ తన దేశ సైనిక సామర్థ్యాన్ని పెంచుకోవాల్సింది పోయి.. తన పొట్టను పెంచుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. రష్యా ట్యాంకులు మళ్లీ బుడాపెస్ట్ వీధుల్లోకి రాకుండా ఉండాలంటే ఐరోపా దేశాలన్నీ ఐక్యంగా ఉండాలని.. కానీ ఓర్బన్ మాత్రం పుతిన్ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.యుద్ధం మొదలైనప్పటి నుంచి హంగ్రీ తీరు ఉక్రెయిన్‌కు మింగుడుపడటం లేదు. రష్యాపై యూరోపియన్ యూనియన్ విధించిన ఆంక్షలను ఓర్బన్ పలుమార్లు అడ్డుకున్నారు. కీవ్‌కు ఆయుధాలు, నిధులు అందకుండా అడ్డుతగలడమే కాకుండా పుతిన్‌తో తన స్నేహాన్ని బహిరంగంగానే కొనసాగిస్తున్నారు. దీనివల్ల ఉక్రెయిన్ ఆత్మరక్షణలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది.శాంతి స్థాపన కోసం ఇటీవల అబుదాబి వేదికగా రెండో విడత చర్చలు జరిగాయి. ఈ భేటీలో అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, డొనాల్డ్ ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ వంటి ప్రముఖులు పాల్గొన్నప్పటికీ ఎటువంటి పురోగతి లభించలేదు. దీనికి ప్రధాన కారణం ఇరుపక్షాల మొండి వైఖరే. ఉక్రెయిన్‌లోని కీలక ప్రాంతమైన డాన్‌బాస్ నుంచి ఉక్రెయిన్ సైన్యం పూర్తిగా వైదొలగాలని రష్యా పట్టుబడుతోంది. తమ సార్వభౌమాధికారాన్ని వదులుకోవడానికి ఉక్రెయిన్ ససేమిరా అంటోంది.

## బంగ్లా కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం!

కొలువుదీరనున్న ఈ ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని బీఎన్‌పీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఆదివారం సంకేతాలు ఇచ్చాయి.భారత్‌తో నిర్మాణాత్మక సంబంధాలను కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బీఎన్‌పీ స్పష్టం చేసింది. "పరస్పర గౌరవం, ఒకరి ఆందోళనలను మరొకరు అర్థం చేసుకుంటూ, ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటాం" అని బీఎన్‌పీ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రధాని మోదీతో పాటు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇతర సార్క్ దేశాధినేతలను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించనున్నట్లు సీనియర్ నేతలు తెలిపారు. 2014లో ప్రధాని మోదీ ప్రమాణస్వీకారం తర్వాత మళ్లీ ఈ స్థాయిలో సార్క్ నేతలు ఒకచోట చేరడం ఇదే అవుతుంది.ఈనెల 17న కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయనుండగా, అదే రోజున కొత్త కేబినెట్ కూడా కొలువుదీరే అవకాశం ఉంది. దేశ ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యమని, దానిని దృష్టిలో ఉంచుకొనే విదేశాంగ విధానం ఉంటుందని బీఎన్‌పీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ ఇప్పటికే స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ చొరవతో ప్రారంభమైన సార్క్‌ను పునరుద్ధరించాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బలహీనమైన ఆర్థిక వ్యవస్థ, క్షీణించిన శాంతిభద్రతల మధ్య తాము ప్రయాణం మొదలుపెట్టబోతున్నామని ఆయన వ్యాఖ్యానించారు.ఫిబ్రవరి 12న జరిగిన జాతీయ ఎన్నికల్లో బీఎన్‌పీ కూటమి 212 స్థానాల్లో గెలుపొంది భారీ మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే. సుదీర్ఘకాలం తర్వాత బీఎన్‌పీ అధికారంలోకి వస్తుండటంతో ఈ పరిణామాలపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో ఎంఐఎం అక్రమ సంబంధం

ఇండిపెండెంట్లు కూడా చేరడంతో మ్యాజిక్ ఫిగర్ దాటిందన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిస్తే కూడా 26 సీట్లకే పరిమితమయ్యాయి.. అయినా బీజేపీకి మేయర్ పదవి దక్కకూడదని ఆ మూడు పార్టీలు ఒక్కటయ్యాయని ఆరోపించారు. కరీంనగర్ వేదికగా ఈ పార్టీల బండారం బయటపడబోతోందని, వాటి దిగజారుడు రాజకీయాలను జనం అసహ్యించుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ ప్రతిపాదిత అభ్యర్థికి మద్దతిద్దామని స్థానిక ఎమ్మెల్యే తన పార్టీ కార్పొరేటర్లకు చెబుతున్నట్లు తెలుస్తోందని, తమకే మేయర్ పదవి కావాలని ఎంఐఎం కోరుతోందని చెప్పారు. మీకున్న సంఖ్య ఎంత? మీరు ఎలా మేయర్ అవుతారు అని నిలదీశారు. కరీంనగర్‌లో కలిసి ఉండాలన్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నిర్ణయం రాష్ట్ర నాయకత్వాలదా .. స్థానిక నేతల అభిప్రాయమా స్పష్టం చేయాలన్నారు. ఈ కారణంగానే ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఈ-ఫార్ములా రేస్, కాళేశ్వరం కేసుల్లో ఆధారాలున్నా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేయడం లేదా అని ప్రశ్నించారు.కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందాన్ని గమనించే ప్రజలు బీజేపీని ఆశీర్వదించారని, ఇండిపెండెంట్లు సైతం బీజేపీలో చేరుతున్నారని చెప్పారు. ప్రజా తీర్పుకు భిన్నంగా కుట్రలు చేస్తే బీజేపీ శక్తి ఏందో, కరీంనగర్ ప్రజల దమ్మేందో చూపిస్తాం అని వ్యాఖ్యానించారు. కరీంనగర్ వేదికగానే కాంగ్రెస్ హామీల సంగతి చూస్తామన్నారు. లక్షలాదిమంది మహిళలు, వృద్ధులు, రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్, డీఏలు, ఈపీఎఫ్ పైసలు రాని రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ రోడ్డుపైకి ఎక్కిస్తా.. లక్షలాదిమంది రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులను రోడ్లపైకి తెస్తా.. కాంగ్రెస్‌కు సెగ తగిలిస్తా అని బండి హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలారా.. కరీంనగర్‌లో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ సపోర్టు చేస్తుంది.. దీనికి మీరు సమ్మతమేనా అని అడిగారు.

## బీఆర్ఎస్ హాయంలో పండుగలకు పూర్వ వైభవం

బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే పండుగలకు పూర్వ వైభవం వచ్చిందని, పండుగలకు పూర్వవైభావాన్ని తెచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగాధర మండలం కోట్లనరసింహులపల్లి లోని ఎరుకల నాంచారీశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచులు కరబూజ తిరుపతి గౌడ్ చిలుముల సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు దూలం శంకర్ గౌడ్, రేగుల తిరుపతి, గడ్డం స్వామి, గంగాధర సంపత్, ఇరుగురాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఆయన తీవ్రంగా స్పందిస్తూ తెలంగాణ పోలీసులకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ వార్తలువ్యూస్ కోసం ఒక నిరుపేద వ్యాపారిని బహిరంగంగా అవమానించడం, అతనికి మత రంగు పులిమి వేధించడం అత్యంత హేయమైన చర్య అని ఒవైసీ పేర్కొన్నారు. కేవలం 10 రూపాయలకు కోవా బన్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తిని "ఫుడ్ జిహాద్" పేరుతో భయభ్రాంతులకు గురిచేసిన యూట్యూబర్లపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ఇటువంటి ధోరణిని మొగ్గలోనే తుంచివేయాలని ఆయన స్పష్టం చేశారు మేడారం జాతరలో కర్నూలు జిల్లా వెలుగుగోడు గ్రామానికి చెందిన షేక్ షావలీ అనే వ్యక్తి తన సోదరుడితో కలిసి కేవలం 10 రూపాయలకే కోవా బన్ విక్రయిస్తున్నారు. అయితే, వ్యూస్ మరియు లైక్స్ కోసం కొంతమంది యూట్యూబర్లు (తేజస్వి న్యూస్ ఛానల్) అతనిని చుట్టుముట్టి. ఆ ఆహారంలో ఏదో కలిపారంటూ, అది 'ఫుడ్ జిహాద్' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాకుండా.. ఆ ఆహారం సురక్షితమేనని నిరూపించడానికి వలీని అందరి ముందే దానిని తినాలని బలవంతం చేసి వేధించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సామాన్యుల నుంచి రాజకీయ నాయకుల వరకు అందరూ యూట్యూబర్ల తీరును తప్పుబట్టారు. తాజాగా ఇదే ఘటనపై అసదుద్దీన్ ఒవైసీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ వలీకి అండగా నిలిచాడు.

## కరీంనగర్ మేయర్ పోటీలో ఉన్నాం

రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. "కరీంనగర్ మేయర్ పీఠం ఎవరిదో రేపు తేలిపోతుంది.. ఆ సీటును దక్కించుకునే రేసులో కాంగ్రెస్ పార్టీ ముందుంది" అంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేసిన ఈ ఓపెన్ స్టేట్‌మెంట్ బీజేపీ, బండి సంజయ్ వర్గాల్లో గుబులు పుట్టిస్తుంది.ముఖ్యంగా ప్రత్యర్థుల విమర్శలపై తనదైన శైలిలో స్పందించిన పొన్నం.. "మాది రాజకీయ పార్టీ, మేము ఖచ్చితంగా రాజకీయం చేస్తాం. ఇందులో దాపరికం ఏముంది?" అంటూ కుండబద్దలు కొట్టారు. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామనే పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రంగంలోకి దిగి సమీకరణాలను చక్కదిద్దుతుండటంతో, కరీంనగర్ మేయర్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందా? లేక విపక్షాలు ఏకమై షాక్ ఇస్తాయా? అన్నది ఉత్కంఠగా మారింది. రేపటి 'పట్టాభిషేకం' పర్వంలో అసలు 'కింగ్' ఎవరో తేలాల్సి ఉంది.కరీంనగర్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## దళితుడిని అధ్యక్షా అని పిలిచేలా చేశా

బాధ్యత తీసుకుంటాననే ఉద్దేశంలో చెప్పానని ఆయన వెల్లడించారు. కానీ దానిని మరోలా అర్థం చేసుకున్నారని తెలిపారు.సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు. ప్రజలు తమకు సేవ చేయడానికి ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. అందుకే రాజకీయ నాయకులు పాలకులుగా భావించుకోవద్దని, సేవకులుగానే ఉండాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపై విపక్షాలు ప్రజలను నిందిస్తున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి తండాలో పాఠశాల భవనాలు ఉండాలని అన్నారు. తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంట్ విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని అన్నారు. తాము సంక్షేమంతో పాటు విద్యార్థులకు మంచి విద్య కూడా ఇవ్వాలనుకుంటున్నామని అన్నారు. చదువుకుంటేనే మంచి ఉద్యోగాలు, కీలక పదవులు వస్తాయని అన్నారు.సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణకు దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ తప్పాడు. కానీ తాము అలా చేయలేదు. దళితుడిని స్పీకర్ చేసి అధ్యక్షా అని పిలిచేలా చేశామని అన్నారు. దళితులకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చాం.. స్పీకర్ పదవి ఇచ్చామని తెలిపారు. ప్రజా తీర్పును అవమానించేలా ఎవరూ మాట్లాడొద్దు.. నేనే రాజు.. నేనే మంత్రిని అని ఎక్కడా చెప్పలేదు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలకు తానే బాధ్యుడిని అని చెప్పానని గుర్తుచేశారు. గెలిస్తే పొంగిపోవడం.. ఓడిపోతే కుంగిపోవడం తనకు తెలియదని అన్నారు. వచ్చే నాలుగు ఏళ్లలో నా రాజకీయ ప్రస్థానానికి 20 ఏళ్లు ముగుస్తాయి.. వచ్చే 20 ఏళ్లు కూడా పేదల సంక్షేమం కోసం పనిచేస్తానని చెప్పారు. నల్లమలలో 20 ఎకరాల్లో సంత్ సేవాలాల్ పుణ్యక్షేత్రం నిర్మిస్తామని కీలక ప్రకటన చేశారు. వచ్చే సేవాలాల్ జయంతి నాటికి పుణ్యక్షేత్రం పూర్తి చేస్తామని అన్నారు. హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర సాధనలో లాంబాడా యువకులది కీలక పాత్ర అని గుర్తుచేశారు. తెలంగాణ పునర్:నిర్మాణంలో లంబాడాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలోని అన్ని లంబాడా తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇకనుంచి రోడ్లు లేకుండా రాష్ట్రంలో ఏ తండా ఉండకూదని అన్నారు. ప్రతీ తండాలో ప్రభుత్వ స్కూల్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. నాలుగు నెలల్లో 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకోబోతున్నానని సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయం గుర్తుచేశారు. ఆలోపే తండాలన్నింటికీ రోడ్ల సౌకర్యం కల్పిస్తామని ప్రకటన చేశారు. లంబాడా యువకులు అందరూ కెరియర్‌ను గొప్పగా మల్చుకోవాలని సూచించారు. ఊర్లోనే ఉంటాం, వ్యవసాయం చేసుకుంటాం అనే ధోరణిని మైండ్‌లోంకి తీసేయాలని సూచించారు. గ్రూపు-1, గ్రూపు-2 ఉద్యోగాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని, నచ్చిన రంగంలో రాణించేలా కృషి చేయాలని, అందుకు ప్రభుత్వం సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక క్లారిటీ ఇచ్చారు. గత పదేళ్లలో లేని విధంగా లక్షలాది కొత్త రేషన్ కార్డులు, 50 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో 8 ఏళ్లు అధికారంలో ఉంటుందని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మంత్రులు, సీనియర్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై నిన్న కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు.

## మేము అనుకున్నన్ని రాలేదు... కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే

బీఆర్ఎస్ కౌన్సిలర్లను బెదిరిస్తున్నారని, కిడ్నాప్ చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కాంగ్రెస్. సీపీఐ అలయెన్స్‌లో ఉన్నాయని సింగరేణిలో కొన్నిచోట్ల బీజేపీ, సీపీఐ సైతం కలిసి పనిచేస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. సింగరేణిలో జరుగుతున్న దోపిడిని అరికట్టడానికే కొన్నిచోట్ల సీపీఐకి మద్దతిచ్చా మన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై ఎట్టిపరిస్థితుల్లో బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30కి పైగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని తాము అంచనా వేశామని... కానీ తుది ఫలితాల్లో ఆ సంఖ్య కొంత మేర తగ్గిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని అన్నారు. హంగ్ ఫలితాలు వచ్చిన మున్సిపాలిటీల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని కేటీఆర్ చెప్పారు. ఛైర్మన్ పీఠాలను దక్కించుకోవడంలో కీలకమైన ఎక్స్ అఫీషియో ఓట్ల విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో చర్చించామని తెలిపారు. తమ పార్టీకి ప్రజాప్రతినిధులు ఉన్న ప్రతి చోటా కచ్చితంగా పట్టు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గాలిలో మేడలు కట్టిందని, కానీ క్షేత్ర స్థాయిలో ప్రజలు వారికి ఆశించినన్ని మున్సిపాలిటీలను ఇవ్వలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో ఆయన బీజేపీపై సెటైర్లు వేశారు. నిజామాబాద్, కరీంనగర్ వంటి ఒకటి రెండు ప్రాంతాల్లో మినహా ఆ పార్టీ ప్రభావం ఎక్కడా కనిపించలేదని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో కేసీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పొత్తులో ఉన్న కాంగ్రెస్-సీపీఐ మధ్య ఒప్పందం జరిగితే ఇబ్బందేం లేదని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం కలిసి పనిచేద్దామన్నాం.. కాంగ్రెస్, బీజేపీ సింగరేణిని దోచుకుంటున్నాయని చెప్పాం.. ఏ కారణం చేత పొత్తుకు సీపీఐ ఒప్పుకుందో, ఏం ఒత్తిళ్లు ఉన్నాయో మాకు తెలియదని కేటీఆర్ అన్నారు.హంగ్ వచ్చిన మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ నేతలు అరాచకాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఎత్తుకెళ్లి ప్రలోభాలకు గురిచేస్తున్నారు. పోలీసులను, గుండాలన ఇళ్లకు పంపి బెదిరింపులకు గురిచేస్తున్నారు. అయినా ఎక్కడా బెదరకుండా బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ధైర్యంగా ఉన్నారు. రాష్ట్రంలో ఇంకా కొన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠంపై క్లారిటీ వచ్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్, సీపీఐ ఒక అవగాహనకు వచ్చాయి. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను చెరో రెండున్నరేళ్ల చొప్పున పంచుకోవాలని నిర్ణయించాయి. మొదటి రెండున్నరేళ్లు సీపీఐకి, ఆ తర్వాత కాంగ్రెస్‌కు మేయర్ పీఠం దక్కనుంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం-1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, బీఆర్ఎస్-8, బీజేపీ-1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈనెల 16న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు శనివారం మీడియా చిట్ చాట్‌లో మాట్లాడుతూ..వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ అసంతృప్తిగానే ఉందని, వాళ్ళు ఆశించినన్ని స్థానాలు రాలేదన్నారు. మా పార్టీ కార్యకర్తల గట్టి పోరాటం వలన, అద్భుతంగా పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. ఓవరాల్‌గా 30 మున్సిపాలిటీల పైగా వస్తాయి అనుకున్నామని అన్నారు.

## నేటి తరానికి స్ఫూర్తినిచ్చేలా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావాలి

ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 48వ వార్షిక సంచికను ఆవిష్కరించిన ఆయన, విద్యా రంగం పై ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను వివరించారు.అత్యాధునిక వసతులతో పాఠశాలల పునర్నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలు అంటే కేవలం భవనాలు మాత్రమే కాదని, అవి విజ్ఞాన కేంద్రాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో విద్యకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, డిజిటల్ విద్యా విధానం, తరగతి గదుల నిర్మాణం, తాగునీటి వసతి, బాలికలకు ప్రత్యేక వసతులు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.ప్రపంచంతో పోటీ పడేలా 'యంగ్ ఇండియా' స్కూల్స్, తెలంగాణ బిడ్డలు ప్రపంచ దేశాలతో పోటీ పడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 100 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మాణాలను అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. నాణ్యమైన విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, అందుకే ప్రజా ప్రభుత్వం విద్య పై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.

### పూర్వ విద్యార్థులకు పిలుపు

ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "మీరు ఈ స్థాయికి చేరుకోవడానికి కారణమైన పాఠశాలకు, ఈ సమాజానికి తిరిగి ఏమి ఇవ్వగలరో ఆలోచించండి" అని పిలుపునిచ్చారు. నేటి తరానికి స్ఫూర్తినిచ్చేలా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావాలని సూచించారు. పెద్దల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. విద్యార్థులను భావి భారత మార్గదర్శకులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపైనే ఉంది. ఉపాధ్యాయులు కేవలం అక్షరాలను మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో భాషా సంస్కారాన్ని, విలువల పట్ల గౌరవాన్ని పెంపొందించాలి. నాయకుల తప్పుడు ధోరణులను గుడ్డిగా అనుసరించకుండా, విజ్ఞతతో వ్యవహరించేలా వారిని మేధావులుగా మార్చాలి. పాఠశాల దశలోనే నైతిక పునాదులు బలంగా పడితేనే, భవిష్యత్తులో ఈ విద్యార్థులు సమాజానికి వెలుగునిచ్చే బాధ్యతాయుతమైన నాయకులుగా ఎదగగలరని" భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ప్రధాన అంశాలను మంత్రి సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ కేవలం అంకెలతో కూడిన పద్దుల ప్రకటన మాత్రమే కాదని, 5 కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని అన్నారు. మొత్తం రూ.3,32,205 కోట్ల అంచనాతో రూపొందించిన ఈ బడ్జెట్, రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక లోటు రూ. 75,868 కోట్లు కాగా, రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లుగా ఉందని సభకు తెలిపారు. ఇక మూలధన వ్యయం రూ. 53,915 కోట్లు, కేంద్ర పన్నుల వాటా రూ. 64,362 కోట్లు, పన్ను ఆదాయం రూ. 1,25,845 కోట్లు, పన్నుయేతర ఆదాయం రూ. 11,473 కోట్లుగా ఉందని పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం అనేవి రెండు చక్రాల వంటివని, వీటిని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా, సంపద సృష్టి ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని అన్నారు.సాగునీరు అందక ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న రాయలసీమ రైతాంగానికి ఈ బడ్జెట్ అండగా నిలవనుందని మంత్రి పయ్యావుల అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, సీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించడమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. తద్వారా దశాబ్దాల కాలంగా ఉన్న రైతుల కలలను సాకారం చేస్తామని భరోసా ఇచ్చారు.

## రుణ మొత్తంలో 70% దాకా కేంద్రమే గ్యారంటీగా ఉంటుంది.

వాటి అభివృద్ధి కోసం అర్బన్ చాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. ఈ పథకానికి కేంద్ర సాయంగా ఏకంగా రూ.లక్ష కోట్లను కేటాయించింది! ఈ పథకం 2025--26 నుంచి 2030--31 ఆరథిక సంవత్సరం దాకా ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. అనంతరం అవసరాన్ని బట్టి మరింతకాలం పొడిగిస్తారు. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఏఐ సదస్సు సోమవారం నుంచి ఢిల్లీలో ప్రారంభం కానుంది. ఐదు రోజుల పాటు సాగే ఈ సదస్సులో 20 దేశాల అధినేతలు, ముఖ్య నేతలతో పాటు దిగ్గజ ఏఐ కంపెనీల సీఈఓలు తదితరులు పాల్గొంటున్నారు. సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 40 మందికి పైగా సీఈఓలతో భేటీ కానున్నారు. వీరిలో శామ్ ఆల్టమన్ (ఓపెన్‌ఏఐ), బిల్ గేట్స్, డేరియో అమొదెయ్ (ఆంత్రోపిక్) తదితరులున్నారు. భారత్‌లో పెట్టుబడి ప్రణాళికలను గురించి వీరంతా తమ ఆలోచనలను ప్రధానితో పంచుకోనున్నారు. ఈ సదస్సు సందర్భంగా పలు రంగాల్లో ఏకంగా 100 బిలియన్ డాలర్ల మేరకు ఏఐ పెట్టుబడులకు ఒప్పందాలు కుదురతాయని అంచనా. వచ్చే నాలుగేళ్లలో భారత్‌లో ఏకంగా రూ.15 లక్షల కోట్ల మేరకు పెట్టుబడి ప్రణాళికలను మైక్రోసాఫ్ట్ గత డిసెంబర్లో ప్రకటించడం తెలిసిందే. ఏఐ మౌలిక సదుపాయాలు, క్లౌడ్ సామర్థ్య పెంపు, అత్యాధునిక డిజిటల్ నైపుణ్యాల్లో లక్షలాది మంది యువతకు శిక్షణ తదితరాలపై ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్టు కంపెనీ వెల్లడించింది. ఇందులో పాల్గొనేందుకు ఇప్పటికే ఏకంగా 2 లక్షల మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారు. గత ఏఐ సదస్సులు పారిస్, సియోల్ తదితర నగరాల్లో జరిగాయి. నగరాలు తమ కాళ్లపై తాము నిలబడేలా, మార్కెట్ నుంచి నిధులు సమీకరించుకునేలా యూసీఎఫ్‌ను కేంద్రం రూపొందించింది. ఇందులో భాగంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చేపట్టే పట్టణాభివృద్ధి ప్రాజెక్టుల్లో 25% నిధులను యూసీఎఫ్ కింద కేంద్రం ఇస్తుంది. ఇందుకోసం ప్రాజెక్టు నిధుల్లో కనీసం 50 శాతాన్ని రాష్ట్రాలు మార్కెట్ నుంచి సమీకరించాల్సి ఉంటుంది. మున్సిపల్ బాండ్లు, బ్యాంక్ రుణాలు లేదా పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) వాటిని సమకూర్చుకోవాలి. మిగతా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, లేదా స్థానిక సంస్థలు భరించాలి. యూసీఎఫ్‌తో రాబోయే ఐదేళ్లలో దేశ పట్టణాభివృద్ధి రంగంలో ఏకంగా రూ.4 లక్షల కోట్ల మేరకు పెట్టుబడులు వెల్లువెత్తుతాయని కేంద్రం అంచనా వేస్తోంది. పట్టణాభివృద్ధిలో గ్రాంట్ ఆధారిత విధానం స్థానంలో మార్కెట్, సంస్కరణల ఆధారిత విధానానికి ఇది నాంది పలుకుతుందని ఒక ప్రకటనలో పేర్కొంది. యూసీఎఫ్ పథకంలో భాగంగా పోటీతత్వానికి కేంద్రం తెర తీసింది. పారదర్శకంగా, సంస్కరణలు అమలు చేసే నగరాలకే ప్రాధాన్యమిస్తారు. పాలనలో డిజిటల్ విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, అర్బన్ ప్లానింగ్ సంస్కరణలు అమలు చేసే నగరాలు రేసులో ముందుంటాయి. అంతేగాక టైర్2, టైర్3 నగరాలు, ముఖ్యంగా లక్ష లోపు జనాభా ఉన్న చిన్న పట్టణాల కోసం రూ.5,000 కోట్లతో ప్రత్యేక కార్పస్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఈశాన్య రాష్ట్రాలు, కొండ ప్రాంతాల్లో లక్ష లోపు జనాభా ఉన్న పట్టణాలు మార్కెట్ రుణాలు పొందడానికి కేంద్రం 'క్రెడిట్ రీపేమెంట్ గ్యారంటీ'ఇస్తుంది. దీనికింద తొలిసారి రుణాలకు రూ.7 కోట్లు లేదా రుణ మొత్తంలో 70% దాకా కేంద్రమే గ్యారంటీగా ఉంటుంది.

మూడు రంగాలపై ఫోకస్

యూసీఎఫ్ ద్వారా మూడు రకాల అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తారు...

నగరాల విస్తరణ, ఆర్థిక కారిడార్లు, రవాణా వ్యవస్థ మెరుగుదల

పాత బస్తీలు, హెరిటేజ్ ప్రాంతాల ఆధునీకరణ, బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు, విపత్తుల నుంచి రక్షణ

తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త నిర్వహణ (స్వచ్ఛత), నీటి వనరుల రక్షణ ఎవరికి వర్తిస్తుంది?

10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలు

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రాజధానులు

లక్ష జనాభా దాటిన పారిశ్రామిక నగరాలు

చిన్న పట్టణాలు (గ్యారెంటీ స్కీమ్ కింద)ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు.

## రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అభ్యర్థులు బరిలోకి దిగబోతున్నారు

విషయం తెలిసిందే.ఈ క్రమంలో వచ్చిన గ్రామ పంచాయతీ, మున్సినల్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా వారు పోటీ చేయలేదు. కానీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం కవిత అనుచరులు పలు మున్సిపాలిటీల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కాగా త్వరలోనే రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రాబోతున్నాయి. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్సీ కవిత కీలక ప్రకటన చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అభ్యర్థులు బరిలోకి దిగబోతున్నారని ఆమె స్పష్టం చేశారు. అయితే, ఏ గుర్తుపై పోటీ చేస్తామనేది ఇప్పుడే వెల్లడించలేమని పేర్కొంటూ కవిత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెరలేపారు.ఈ ప్రకటనతో స్థానిక సంస్థల ఎన్నికల వేళ క్షేత్రస్థాయి రాజకీయాలు మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాలకే పరిమితమైన తెలంగాణ జాగృతిని ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దించడం ద్వారా తన రాజకీయ వ్యూహాన్ని కవిత మరో స్థాయికి తీసుకెళ్లారు. కేవలం పార్టీ ప్రచారం కోసమే కాకుండా, స్వతంత్ర శక్తిగా గ్రామస్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా ఈ అడుగు వేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ప్రధాన రాజకీయ పార్టీల సమీకరణలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా చేసుకున్న వారికి ఒకటే విషయం చెబుతున్నానని, ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. ఇప్పుడే తొందరపడి మాట జారవద్దని, తమపై కారుకూతలు కూయవద్దని బీఆర్ఎస్ వారిని హెచ్చరించారు.ఇప్పటికైనా మీ తప్పులను సరిదిద్దుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, గతంలో 90 శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఈసారి 16 స్థానాలకే పరిమితమైందని కవిత గుర్తు చేశారు. ప్రజల మద్దతును ఎందుకు కోల్పోయామో బీఆర్ఎస్ ఆలోచించాలని సూచించారు.ఉత్తర తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పనిచేసిందని కవిత ఆరోపించారు. ఆ రెండు పార్టీల పొత్తుకు ఇది తొలి మెట్టు అన్నారు. కాంగ్రెస్ పార్టీతో మిలాఖత్ అయిన సీపీఐకి కొత్తగూడెంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతివ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై సాంబశివరావు చేసిన ఆరోపణలను అంగీకరిస్తున్నారా అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేకపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేశారని అన్నారు. ఆ లోటును తెలంగాణ జాగృతి భర్తీ చేస్తుందని కవిత పేర్కొన్నారు. బీజేపీ కరీంనగర్‌లో తప్ప ఎక్కడా గెలవలేదని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ రూ.30 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తమకు 17 స్థానాలు రావడమే చాలా ఎక్కువ అన్నట్లుగా కేటీఆర్ మాట్లాడటం విచిత్రమని కవిత అన్నారు.గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబంధనలను ఉల్లంఘించారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.జాగృతి రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించిన తర్వాత తమ పార్టీకి చెందిన నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారని అన్నారు. తక్కువ సమయంలోనే ప్రజలు తమను ఆదరించారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి, ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ కలిసి పోటీ చేసి అద్భుత విజయాన్ని సాధించాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తాము 40 వార్డులు గెలుచుకున్నామని అన్నారు.అధికారికంగా 33 స్థానాల్లో తమ అభ్యర్థులు విజయం సాధించారని, మరో 7చోట్ల సాంకేతిక కారణాల వల్ల స్వతంత్రులుగా గెలిచారని వెల్లడించారు. ముఖ్యంగా వడ్డేపల్లి మున్సిపాలిటీలో తమకు స్పష్టమైన మెజారిటీ వచ్చిందని కవిత వెల్లడించారు.తమ విజయంలో తెలంగాణ జాగృతి ప్రమేయం లేదని ఏఐఎఫ్‌బీ నాయకుడు వడ్డేపల్లి శ్రీనివాసులు నిన్న ప్రకటించారు. అయితే ఈరోజు కవిత ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి అంబటి బోజిరెడ్డి, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించడం గమనార్హం. వడ్డేపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ జాగృతి, ఏఐఎఫ్‌బీ కలిసి కైవసం చేసుకున్నాయని కవిత స్పష్టం చేశారు.

# పి ఆర్ టి యు తెలంగాణ ఎల్లప్పుడు ఉపాధ్యాయుల సమస్యలే ఎజెండాగా పనిచేస్తుంది

## గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి.



**నిర్మల్ మార్చ్ 01 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** నిర్మల్ లో పి ఆర్ టి యు తెలంగాణ ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పిసిసి అధికార ప్రతినిధి మరియు పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక,ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని ఈ విషయంలో ఉపాధ్యాయులు ఎలాంటి ఆందోళన చెందకూడదు అని ,తాను ఎల్లవేళలా ఉపాధ్యాయుల వెంట ఉండి ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు .ఈ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి విద్యావ్యవస్థలో నెలకొన్న అనేక సమస్యలను తన ద్వారా తెలుసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్న క్రమంలో విద్యా కమిషన్ ఈరకంగా రిపోర్టు ఇచ్చి ఉపాధ్యాయులను అయోమయ పరిస్థితికి గురిచేయడం సరైంది కాదని వారు తెలిపారు.త్వరలోనే ప్రభుత్వం మంచి పిఆర్సి ని ఉద్యోగులకు ప్రకటిస్తుందని అలాగే ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించడం ద్వారా అన్ని రకాల ప్రమోషన్స్ కూడా సాధిస్తామని, డి ఎస్ సి 2008 వారికి పాత పెన్షన్ అమలు కాబోతుందని, మోడల్ స్కూల్ గురుకులాల ఉపాధ్యాయులకు 010 పద్ధతి ద్వారా ప్రతినెల 1వ తేదీనే వేతనాలు వచ్చేటట్టు కృషి చేస్తానని తెలిపారు. గత పిఆర్సి లలో ఎస్జిటి స్కూల్ అసిస్టెంట్స్ పే స్కేల్ ల లో వ్యత్యాసం బాగా వచ్చిందని వీటిని సవరించేటట్లు చూస్తానని, కేజీబీవీ ఉపాధ్యాయునులకు ఈ సంవత్సరం నుండే ఎస్ఎస్సీ, ఇంటర్ పరీక్ష విధులు అలాగే మూల్యాంకన విధులు కూడా వారికి కేటాయించనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు , రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చంద్రశేఖర్ రావు , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓం ప్రకాష్ , నిర్మల్ జిల్లా అధ్యక్షులు చక్రాల హరి ప్రసాద్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మసీయుద్దీన్,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నగేష్, సాయి కృష్ణ, రాందాస్, వేణుగోపాల్, ముత్యం, బాలకృష్ణ, వెంకటరమణ, రవికుమార్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి.



**పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే.సదానందం. మార్చి.01,2026. :-** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకొని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య అన్నారు. శనివారం ఆయన ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ మేళా నిర్వహించారు. పిల్లలు తయారుచేసిన సైన్స్ పరికరాలు, ప్రయోగ అంశాలను ప్రదర్శించారు. ఈ సైన్స్ మేళాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బాలబాలికలకు ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ శాస్త్ర పరిజ్ఞానం మనిషిని ఉన్నతునిగా చేస్తుందని, సమాజంలో రోజురోజుకు మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ సామాజిక మార్పు తీసుకురావాలని ఆయన కోరారు. పిల్లలు క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సామాజిక స్పృహతో పాటు శాస్త్రీయ వైఖరి కలిగి ఉండాలన్నారు. సర్ సివి రామన్ తోపాటు పలువురు శాస్త్రవేత్తల ఆవిష్కరణలు, వారి గొప్పతనం గురించి వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, గోపిశెట్టి సుప్రియలు శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యతను వివరించారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలు సైన్స్ కు సంబంధించిన చక్కని పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. తర్వాత పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు తెలంగాణ నిర్మల్ జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ ను పరామర్శించిన గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**నిర్మల్ /మార్చ్ 01( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** రెండురోజుల క్రితం విధులకు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం లో గాయపడిన పి ఆర్ టి యు తెలంగాణ నిర్మల్ జిల్లా అధ్యక్షులు చక్రాల హరి ప్రసాద్ ని టిపిసిసి అధికార ప్రతినిధి మరియు పి ఆర్ టి యు తెలంగాణ సంఘ వ్యవస్థాపకులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నిర్మల్ లో పరామర్శించారు. వారి వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు , రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓం ప్రకాష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మసీయుద్దీన్ మరియు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

## నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్ / బైంసా / మార్చ్ 01 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** 46 కోట్ల 89 లక్షల 60 వేల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్. గ్రామాల్లో జోరుగా కోనసాగనున్న అభివృద్ధి పనులు.ఇక గ్రామాల్లో నూతనంగా గ్రామ పంచాయతీ భవనాలు, మహిళ సమైక్య భవనాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడ నిర్మాణాలకు నిధులను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తన కోటా లో 46 కోట్ల 84 లక్షల 60 వేల రూపాయలనిధులను మంజూరు చేయించారు. గతం లో మంజూరు అయినవి కాకుండా ఒకే సారి పెద్ద మొత్తం లో నిధులను తెచ్చారు.దీనికి సంబందించిన ప్రొసీడింగ్ కాపీ లను సర్పంచ్ లకు, నాయకులకు అందించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు పెద్ద మొత్తం లో నిధులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రతి గ్రామానికి పెద్ద మొత్తం లో నిధులు మంజూరైనందుకు ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుంది.

## ఉద్యమ కళా కారుల సంగీ భావ సభ విజయవంతం



**వేములవాడ టౌన్, పోరు తెలంగాణ ప్రతినిధి:** కరీంనగర్ లో ఉద్యమ కళాకారులు ఉద్యమకారుల యొక్క ప్రభుత్వశీ నకు కృతజ్ఞతా ర్యాలీ అమర వీరుల స్థూపం నుండి ప్రారంభ మై పిలిమ్ భవన్ వరకు సాగింది. కళా కారులు ఆట పాటలతో రోడ్లు కిక్కిరిసి పోయాయి. ఇట్టి వేలాది ఉద్యమకారులు ఉద్యమకళా కారులు వేలాది గా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు జ్యోతి రెడ్డి, రాష్ట్ర కళాకారుల అధ్యక్షులు యెల్ల పోశెట్టి, రాష్ట్ర సలహాదారులు బొజ్జ కనకయ్య, ఉత్తర తెలంగాణ కార్యదర్శి బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు వారాల దేవయ్య, ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఉద్యమం కళా కారునికి గుర్తింపు కార్డు, నివాస స్థలం, హెల్త్ కార్డు తప్పకుండ ప్రతి ఉద్యమకారునికి అందె వరకు పోరాటం సాగుతుంది. దీనికి ఉద్యమ కళాకారులు వీరొచి తంగా పోరాటం చేయాలి అని పిలుపు నిచ్చారు. ఇట్టి సదస్సులో బోయినపల్లి అధ్యక్షులు మొగిళోజి లక్ష్మిరాజాం, కార్యదర్శి బిళ్ళ వెంకట నర్సయ్య, చందుర్తి మండల అధ్యక్షులు డోంగారి లక్ష్మిరాజాం, జిల్లా నాయకులు కనపర్తి హనుమన్లు, చిలుముల రమేష్, జిల్లా నాయకులు బుర్రి శంకరయ్య, ఆడెపు ప్రేమ్ చందు, వేములవాడ దుర్గయ్య, కల్లెడ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద ఆదివాసీ కుటుంబానికి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చేయూత



**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం, గుండెపుడి గ్రామ పంచాయతీ రాంచంద్రపురం గ్రామంలో ఇటీవలే పూనెం రుక్కమ్మ(గుమ్మస్తా అక్క ) మరణించారు.ఆ కుటుంబానికి దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో దశదినకర్మ కు ఒక క్వింటా బియ్యం అందించారు.కష్టాల్లో ఉన్న వారికి తోడుగా ఉండటమే తన లక్ష్యం అని దుద్దుకూరి సుమంత్ అన్నారు.ఆ కుటుంబానికి తోడుగా ఉన్న పెద్దలకు కూడా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కాళ్ళూరి వెంకటేశ్వరావు,మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి,కొమ్మినేని పాండురంగరావు,యండపల్లి చిట్టిబాబు,కాళ్ళూరి ప్రవీణ్,వాడె నర్సింహారావు,ముక్తి లక్ష్మి,ఇర్ప నగేష్,పూనెం నవీన్,భూక్యా తరుణ్,పూనెం సత్యాలు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ లో పార్టనర్ షిప్ ఇస్తానని ప్రజలను నమ్మించి మోసం చేసిన వ్యక్తి అరెస్ట్.




**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా మార్చ్ 1:** భీమారం మండల కేంద్రంలో ప్రజలను నమ్మించి , అప్పులు చేసి పారిపోయిన హోటల్ వ్యాపారి వేముల శ్రావణ్ గౌడ్ ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుండి 8500 నగదును స్వాధీనం చేసుకున్నారు. జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపిన కేసు వివరాల ప్రకారం నిందితులైన వేముల శ్రావణ్ గౌడ్ మరియు అతని తమ్ముడైన వేముల కిరణ్ గౌడ్ లు గత కొన్ని సంవత్సరాలు గా భీమారం గ్రామంలో హోటల్ వ్యాపారము చేసుకొంటు జీవిస్తున్నారు. అదే క్రమములో వాటర్ ప్లాంట్ మరియు పేపర్ ప్లేట్ ల వ్యాపారం ప్రారంభించారు. అట్టి వ్యాపారం లో లాభాలు ఇస్తానని ప్రజలకు చెప్పి వారి వద్ద నుండి డబ్బులు తీసుకున్నాడు. అందులో నష్టాలు రావడం తో ఆ తరువాత ప్రజలను నాకు ఇసుక క్వారీ కాంట్రాక్ట్ వచ్చింది అని నమ్మించి వారికి పార్టనర్ షిప్ ఇస్తానని వారి వద్ద నుంచి పెద్ద మొత్తములో భీమారం గ్రామము మరియు ఇతర గ్రామాలకు చెందిన సుమారు 62 మంది వ్యక్తులను నమ్మించి వారి దగ్గర నుంచి మొత్తం =ం.1,58,25000/- రూపాయలను తీసుకొని ఆ తరువాత అతనికి వ్యాపారములో నష్టం రావడం మరియు అట్టి డబ్బు ని తన స్వంత అవసరాలకు వాడు కున్నాడు . డబ్బులు ఇచ్చిన వారు తిరిగి ఇవ్వమని అతనిని డబ్బులు ఆడగడము తో వాటిని తీర్చ లేక కుటుంబ సమేతం గా పారి పోయినాడు. కొత్త పోటు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కేసు ని భీమారం ఎస్ ఐ ఏ.రాజేందర్ దర్యాప్తు చేసి, నిందితుడైన వేముల శ్రావణ్ గౌడ్ ను అవుడం ఠ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని, అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తామని ఏసిపి తెలిపారు.





**పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే.సదానందం. మార్చి.01,2026. :-** కాల్వ శ్రీరాంపూర్ మండల్ తారుపల్లి ఉన్నత పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలు సంబంధించిన నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. చంద్రయాన్, జెసిబి, నీటి శుద్ధీకరణ, భూకంప లేఖిని నమూనా, రాకెట్ తదితర ప్రయోగాలను పాఠశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గాజర వేన స్వరూప సదయ్య,పాఠశాల మిశ్రమ (కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయులు రఘురాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్, రమాదేవి, సత్య ప్రకాశరావు, ఆగయ్య, ఎల్లయ్య, రాజమౌళి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## శాంభవి హై స్కూల్ బాల్కొండ విద్యార్థుల ప్రతిభ




**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ మండలంలోని శాంభవి పాఠశాలలో విశ్వం ఎడ్యుకేషన్ నిర్వహించిన స్పెల్లింగ్ బి స్టేట్ లెవెల్ కాంపిటీషన్, రైజింగ్ స్పెల్లింగ్ బి స్టార్స్,లో ఫస్ట్ క్లాస్ ఆర్ రియాన్షి,సెకండ్ క్లాస్ ఎం.అభినందన్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో పాల్గొనడం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రతి విద్యార్థులందరికీ సర్టిఫికెట్ మరియు ట్రోఫీ ఇవ్వడం జరిగింది, విద్యార్థులలో ఇంగ్లీష్ పట్ల అవగాహన సృజనాత్మకత వెలకితీయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు,పదాలను ఎలా పలకాలో పిల్లలకు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రియాన్షి, అభినందన్ విద్యార్థులను మధుసూదన్ రాజు బొట్ల చైర్మన్, రవిన్ ప్రసాద్, బొట్ల కరస్పాండెంట్ అభినందించారు,


## ఎం. జె. పి భూపతిపూర్ పాఠశాల లో సైన్స్ ఫెయిర్



**పోరు తెలంగాణ పెద్దపల్లిజిల్లా ప్రతినిధి కే.సదానందం. మార్చి.01,2026. :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం లో ఎం జె. పి పాఠశాల లో ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త,నోబెల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించరు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గ్రామ సర్పంచ్ కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థులు ప్రదర్శనలో ఉంచిన ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను అభినందించారు. .విద్యార్థుల్లో సైన్స్ ఫెయిర్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిలో పరిశోధనాత్మకతను వెలికి తీస్తున్నందుకు విద్యార్థులు అభినందించారు.అదేవిధంగా . మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగానికి సాధనం కాదని,అది వ్యక్తిత్వాన్ని , సైన్స్ ఫెయిర్ లో ఏర్పాటుచేసిన విద్యార్థుల ప్రాజెక్టులను తిలకించి .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నయ్య ప్రిన్సిపాల్ జె. శ్రీనివాస్. ఏ. టీ. పి. సురేష్ కుమార్. డిప్యూటీ వార్డెన్ సంధ్యారాణి ,ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల విచారణకు జాతీయ ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు

**పోరు తెలంగాణ నెక్కొండ మార్చి 1** దళితులకు ఇందిరమ్మ ఇళ్ల అన్యాయంపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్ -- మార్చి న గ్రామంలో విచారణ నెక్కొండ మండలం, అప్పలరావుపేట గ్రామంలో దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జరిగిన అన్యాయంపై జాతీయ ఎస్సీ కమిషన్ స్పందించింది. బాధితుల ఫిర్యాదు మేరకు హుటాహుటిన వరంగల్ కలెక్టర్ కార్యాలయానికి కమిషన్ నుంచి నోటీసులు అందాయి ఈ వ్యవహారంలో వాస్తవాలను వెలికి తీసేందుకు, మార్చి 4వ తేదీన అప్పలరావుపేట గ్రామంలోనే నేరుగా క్షేత్రస్థాయి విచారణ జరగనుంది. బాధితులకు జరిగిన అన్యాయాన్ని, అధికారుల నిర్లక్ష్యాన్ని కమిషన్ ప్రతినిధులు స్వయంగా పరిశీలించనున్నారు.


OFFICE OF THE PROJECT DIRECTOR (H), WARANGAL

From:
Smt. N. Sreevani.
I/c Project Director(H)
Warangal

To
The MPDO,
Nekkonda Mandal

Rc.No.A1/1467/Indiramma Indlu/2025 Dt: 27-02-2026

Sir,

Sub: TGHCL – Warangal District – INDIRAMMA INDLU – Compliant regarding Irregularities in the Implementation of Indiramma Indlu Scheme – Enquiry to be conducted on 04.03.2026 at 11.00 AM in Appalaraopet (V) of Nekkonda Mandal – Regarding.

Ref: 1) Application of Smt. Birru Swetha R/o Appalaraopet (V) of Nekkonda (M) addressed to the MD, TGHCL, Hyderabad.
2) Rc.No. ESDW/OL/TG/2026/324350, Dt. 26.02.2026 of the Director, National commission for Scheduled Caste, Hyderabad.
3) Instructions of the Addl. Collector (Rev), Warangal on 27.02.2026

******

I invite kind attention to the reference 2nd cited, wherein the Director, National Commission for Schedule Caste has requested the submission of detailed facts and information regarding the action taken on the allegations of Irregularities in the Implementation of Indiramma Indlu Scheme at Appalaraopet (V) of Nekkonda (M) as raised by Smt. Birru Swetha.

In this regard, it is to inform that an enquiry is scheduled to be conducted on 04.03.2026 at 11:00 AM at Appalaraopet Village by the undersigned officer, in the presence of all the Indiramma Committee Members of Appalaraopet Village, the Panchayat Secretary of Appalaraopet Village, the Assistant Engineer (Housing), Nekkonda Mandal, the MPDO, Nekkonda Mandal, and the Deputy Executive Engineer (Housing), Warangal Rural.

All the concerned officials and committee members are requested to attend the enquiry without fail.

Yours faithfully,
Project Director(H)
Warangal

Copy to Smt. Birru Swetha to attend enquiry on 04.03.2026 at 11.00 AM. At Appalaraopet (V) of Nekkonda (M)
Copy submitted to the District Collector, Warangal [illegible]

## బాల్కొండ ఖాజీ గా ఫైజ్ మోయుద్దిన్ అన్సారీ నియామకం

### పలు మండలాల్లో పెళ్లిళ్లు చేసే అధికార ఉత్తర్వులు జారీ



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) బాల్కొండ ఖాజీ గా ( వివాహ పురోహితుడు)** గా ఫైజ్ మోయుద్దీన్ అన్సారి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాల్కొండ మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఆదివారం ఆయన వివరాలు వెల్లడించారు. బాల్కొండ, ఆర్మూర్, మోర్తాడ్, కమ్మరపల్లి, జక్రాన్ పెల్లి, ఆలూరు, నందిపేట్, డొంకేశ్వర్, ముప్కాల్, మెండోరా, ఎర్గట్ల, వేల్పూర్ మండలాల పరిధిలో తనకు పెళ్లిళ్లు చేసే అధికారం ఉత్తర్వుల్లో ఉందని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి సుమారు 80 సంవత్సరాల పాటు ఈ ప్రాంతంలో ఖాజీ గా విశేష సేవలు అందించాలని ఫైస్ మోయుద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ నూతన ఖాజీ ని బాల్కొండ మర్కస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మజారుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షాహిద్, మైనార్టీ నాయకులు షేక్ వహాబ్,యునుస్, సయ్యద్ రియాజ్, ఇమ్రాన్, సయ్యద్ సంసుద్దీన్ తదితరులు అభినందించారు.

## బాల్కొండ గ్రంథ పాలకు రాలిగా వరలక్ష్మి నియామకం



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ మండల కేంద్రంలో గల గ్రంథాలయానికి నూతన కేంద్ర పాలకు రాలిగా వరలక్ష్మి ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు బాల్కొండలో విధులు నిర్వహించిన గ్రంథ పాలకుడు స్వామి ఆర్మూర్ గ్రంథాలయానికి బదిలీపై వెళ్లారు.ఆర్మూర్ నుండి బాల్కొండ కు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.నూతన గ్రంథ పాలకురాలికి గ్రంథాలయంలోని బుక్స్, రికార్డ్స్,ఫర్నిచర్ ను అప్పగించారు.అనంతరం వరలక్ష్మి మాట్లాడుతూ పాఠకులకు మెరుగైన సేవలు అందిస్తానని తెలియజేశారు,

## ఫతేపూర్ గ్రామంలో మానవ హక్కుల అవగాహన సదస్సు

### ప్రతీ పౌరుడికి ప్రాథమిక హక్కుల పై చట్టాలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** ఆర్మూర్ మండలంలోనీ పత్తేపూర్ గ్రామంలో ఘనంగా మానవ హక్కుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సదస్సులో స్థానిక సర్పంచ్ ఏనుగు ప్రణుక,నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ పౌరుడు తన ప్రాథమిక హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని,సమాజంలో వివక్ష లేని జీవనం సాగించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని తెలిపారు, సామాన్యులకు చట్టాలపై, తమకు ఉన్న హక్కులపై కనీస అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాధితులు తమ హక్కులకు భంగం కలిగినప్పుడు ధైర్యంగా అధికారులను ఆశ్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గంగారెడ్డి(ప్రముఖ నాయకులు) ప్రమోద్ (రెవెన్యూ ఇన్స్పెక్టర్ – ఆర్ ఐ) నితీష్ (పీ ఆర్ ఏ ఈ) గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు హాస్టల్ వార్డెన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆర్.ఐ ప్రమోద్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.సమాజంలో జరిగే అన్యాయాలను అరికట్టడంలో యువత మరియు చైతన్య వంతులైన పౌరులు ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## కొనసాగుతున్న లక్ష్మీనారాయణ ఆలయ బ్రహ్మోత్సవాలు




**నిర్మల్ / లోకేశ్వరం / మార్చ్ 01 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** బాగాపూర్ గ్రామ శివారులో గల లక్ష్మీనారాయణ ఆలయంలో ప్రతి వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజున బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కార్యక్రమాలు శాంతి పాఠం, మండపారాధన,పూజలు హోంమాలు చండీ హోమం లక్ష్మీనారాయణ వస్త్రా విగ్రహాలు మండపా ప్రవేశం, హారతి, ప్రసాద వితరణ నాలం సంతోష్, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి బాగాపూర్ సర్పంచ్ శ్రీ వేద ప్రణీత్ రెడ్డి, ఆలయ అర్చకుడు నరసింహస్వామి సమక్షంలో పూజ కార్యక్రమాల నిర్వాహన జరిగింది. భక్తులు గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని వేద ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది. సోమవారం రోజున లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం అన్నదానం పల్లకి ఊరేగింపు ఏకాంత సేవా కార్యక్రమాలు ఉంటాయని భక్తులు ధన రూపేనా వస్తు రూపేనా సహాయ సహకారాలు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు తెలియజేశాడు. ఆలయ కమిటీ సభ్యులు బాగాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.






**పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కే.సదానందం. మార్చి.01,2026. :-** పెద్దపల్లి పట్టణంలోని వాసవి స్కూల్లో విద్యార్థులలో నటన నైపుణ్యాలను పెంపొందించేందుకు "టాలీవుడ్ డే" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కుంగ్ – ఫు మెలకువలతో పాటు వివిధ పాత్రలలో నటించి తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారుల సహజ నటన, సంభాషణా శైలి మరియు భావ వ్యక్తీకరణ అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నటన, నాట్యం పట్ల మరింత ఆసక్తి పెరిగింది. పాఠశాల చైర్మన్ పాంపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ, ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారి ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## పాంగ్రి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన



**నిర్మల్ / బైంసా మార్చ్ 01 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** ఆదివారం రోజు బైంసా మండలం రాజా పాంగ్రీ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభావంగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది దీనికి గ్రామస్థుల ప్రత్యేక ఆహ్వానం మెరకు ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ,ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లె మోహనరావు పటిల్ ముఖ్య అతిథులుగా హజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.అదే విధంగా భారతదేశ చరిత్రలో ధైర్యసాహసాల ప్రతీకగా నిలిచిన మహానుభావుడు.హిందూవులను ఐక్యమత్యం చేసి మొగాలులను మట్టికరిపించిన చక్రవర్తి శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని స్వరాజ్య స్థాపన కోసం జీవితన్ని అకింతం చేసిన గొప్ప మహానుభావుడు శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ గారు అని వారి యొక్క అడుగు జాడలలో ప్రతి యువత నడవాలని శివాజీ మహారాజ్ గారిని ఆదర్శంగా తీస్కొని ప్రతి వ్యక్తి సమాజంలో మంచి వైపు అడుగులు వేయాలని రాజా పాంగ్రీ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి యొక్క విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామస్థులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

**రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం.**

**ఖమ్మంలో గడ్డపార రాజ్యం.. అర్ధరాత్రి పూట అమానుషంగా పేదల గెంటివేత!**

**కోర్టు ఆదేశాలు బేఖాతరు.. 4000 మంది పోలీసులతో పేదల గుడిసెలపై దౌర్జన్యం.**

**మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ధ్వజం.**





**పోరు తెలంగాణ ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ,మార్చి 01:** రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు. ఆ పత్రాలు అసలైనవి కావని కుంటి సాకులు చెబుతూ పేదల ఇళ్లపై భారీ యంత్రాలను ప్రయోగించారని మండిపడ్డారు. అనంతరం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో తలదాచుకున్న బాధిత కుటుంబాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరామర్శించారు. ఈ కష్టకాలంలో వారికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పక్కనే జాతీయ రహదారి రావడం వల్ల భూమి విలువ పెరిగిందని, అధికార వర్గాలకు అత్యంత సన్నిహితులైన స్థిరాస్తి వ్యాపారులకు ఆ భూములను కట్టబెట్టేందుకే దాడులు చేశారని విమర్శించారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాలుగు వేల మంది భద్రతా బలగాలతో దౌర్జన్యంగా నిరుపేదల గూడు చెదరగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలు, వృద్ధులు, పసిపిల్లలు, రోగులు అని కూడా చూడకుండా, ఉజ్వల భవిష్యత్తు కోసం పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులను సైతం అమానుషంగా లాగి బయటపడేశారని ధ్వజమెత్తారు. పేదలు తమ రెక్కల కష్టంతో కొనుగోలు చేసుకున్న నిత్యావసర వస్తువులు, బియ్యం బస్తాలు, కాయగూరలు, పప్పు దినుసులు, పిల్లల చదువుల పుస్తకాలు అన్నీ శిథిలాల కింద కలిసిపోయాయని విచారం వ్యక్తం చేశారు. కనీసం ఆ వస్తువులను బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా వ్యవహరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో గునపం పట్టుకుని ఏ ఇల్లు కనిపిస్తే ఆ ఇల్లు కూలగొడుతున్నారని రామచంద్రరావు దుయ్యబట్టారు. ఇది ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం ఏమాత్రం కాదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల పక్షాన నిలబడుతుందని ఉద్ఘాటించారు. బాధితులకు అదే స్థలంలో వంద గజాల చొప్పున స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో స్థానిక ప్రజలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా ఇంచార్జ్ బద్ద మహిపాల్ రెడ్డి, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పర్ల శారద, గల్లా సత్యనారాయణ , శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, దొడ్డ అరుణ, రజినీ రెడ్డి, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, నీరుకొండ ఉషారాణి, పమ్మీ అనిత కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, శ్రీ రామనేని మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలి.

**గంట నాగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**




**నిర్మల్ / ఖానాపూర్ /మార్చ్ 01( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** ఖానాపూర్ పట్టణంలోని తాపీ మేస్త్రీల సంఘ భవనంలో సంఘం అధ్యక్షులు కడకుంట్ల నరసింహులు అధ్యక్షతన భావన నిర్మాణ కార్మిక సంఘం ఖానాపూర్ మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గంట నాగయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తు కోసం గతంలో ఏర్పాటుచేసిన సంక్షేమ చట్టం,సెస్ చట్టం లను నాలుగు లేబర్ కోడ్ లలో చేర్చి అనేక కొర్రీలు విధిస్తూ క్రమంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఎత్తి వేసే కుట్రకు పాల్పడుతుంటే, మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ బోర్డును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పుతూ భవన నిర్మాణ కార్మికులను విస్మరిస్తున్నారని, ఇవి కార్మిక వర్గ వ్యతిరేక ప్రభుత్వాలని అన్నారు. సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను అక్రమంగా ఇతర పథకాలకు తరలిస్తూ దుబారా ఖర్చులకు పాల్పడుతున్నారని, కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని కోరుతుంటే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మ్యారేజ్, మెటర్నరీ పథకాల కు లక్ష రూపాయల వరకు పెంచాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ బోర్డును కాపాడాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం హరిత లు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును, యాజమాన్యాలతో బేర సారాలను నిరాకరించడం రాజ్యాంగ విలువలకు విరుద్ధం అని అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం రోజుకి 10 నుండి 12 గంటలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం కార్మిక వర్గంపై పని భారంతో పాటు వారి శ్రమను కారూ చౌకగా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి చిలుకూరి ఇస్తారి మాట్లాడుతూ మన కార్మికుల కోసం ప్రభుత్వంపై మన హక్కులు సాధించేంతవరకు మనందరం కలిసికట్టుగా ఉండి పోరాటం చేసి మన హక్కులను సాధించుకుందాం. జే.రాజు సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శిలి మాట్లాడుతూ అమెరికాతో ఫ్రీ డీల్ పేరుతో భారత దేశ వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులను ఎక్కువ పన్నులు వేసే విధంగా డీల్ కుదిరిచి నాశనం చేస్తున్నాడని దేశ సంపదను కార్పొరేట్లకు అప్పచెపుతున్నాడని వ్యవసాయ రంగంలో కార్పొరేట్ల పెత్తనం కోసం రైతు చట్టాలను మారుస్తున్నాడని విమర్శించారు. ఈ సమావేశంలో సంఘం మండల కార్యదర్శి చిలుకూరి ఇస్తారి, సురపాక రాజన్న బోదాసు చిన్న నరసయ్య పోశెట్టి కోమటిపల్లిభీమయ్య× ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న డివిజన్ నాయకులు ఆదేపు గణేష్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఉపాలి తదితరులు పాల్గొన్నారు.

# అనర్హుల చేతుల నుంచి సర్కారు భూములు స్వాధీనం చేసుకోండి
## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్






**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి//ధర్మారం:** పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అనర్హులైన కొందరు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని కబ్జా చేసిన వారు ఎంతటివారైనా వారి నుండి స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు..పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో ఇంటింటికి సోలార్ పథకం పై జరిగిన అవగాహన కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ-- ధర్మారం మండలంలోని నర్సింగాపూర్, ఖిలావనపర్తి , ధర్మారం గ్రామంలో కొందరు భూములను అక్రమంగా ఆక్రమించుకున్నారని మంత్రి లక్ష్మణ్ అన్నారు. రెవెన్యూ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి పట్టాలు రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు అందజేస్తామని మంత్రి తెలిపారు. ధర్మారం మండల కేంద్రంలో క్రీడా మైదానం కొరకు కేటాయించిన స్థలాన్ని 15 రోజుల్లో చదును చేసి క్రికెట్, వాలీబాల్ ,వాకింగ్ ట్రాక్ కు అనుగుణంగా తీర్చిదిద్దాలని మంత్రి అధికారులకు సూచించారు. రాజకీయంగా జన్మనిచ్చిన ధర్మారం మండలం పై ప్రత్యేక ప్రేమ ఉంటుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సోలార్ పథకాన్ని నంది మేడారం గ్రామస్తులు 100 శాతం ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి చోరవతో మేడారం గ్రామం 100శాతం సోలార్ గ్రామంలో ఎంపిక అయిందని మంత్రి వివరించారు.గ్రామంలో తొలి విడతలో గృహ అవసరాలకు 1486 విద్యుత్ కనెక్షన్లు కు రెండు కిలో వాట్స్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రెండవ విడతలో 628 కరెంట్ వ్యవసాయ పెంపు సెట్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. మేడారం గ్రామాన్ని 100 శాతం సోలార్ వినియోగం గ్రామంగా మార్చడానికి ప్రభుత్వం రూ. 51 కోట్లు విడుదల చేసిందని మంత్రి తెలిపారు. గ్రామంలో విద్యుత్తు లైన్ల మార్పిడి కోసం రూ. 36 లక్షలు కేటాయించడం మంత్రి వివరించారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా బోర్ బావులు తవ్వించామని 80 మందికి మేడారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.

# దళారుల ప్రమేయం లేకుండా ఇందిరమ్మ బిల్లులు.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..





**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి//ధర్మారం:** దళారుల ప్రమేయం లేకుండానే ఇందిరమ్మ లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం గోపాల్ పేట గ్రామంలో తాండ్ర రజిత గంగయ్య లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తుందని మంత్రి అన్నారు. గోపాల్ రావు పేట గ్రామంలో 24 ఇండ్లు మంజూరు చేయగా ఏడు ఇండ్ల నిర్మాణం పూర్తి కావడానికి వచ్చాయని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని దళారులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని మంత్రి తెలిపారు. మార్చి నెలలో మరో 2వేల ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి మంజూరు అవుతాయని అర్హత ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని మంత్రి తెలిపారు.అంతకు ముందు గోపాల్ రావుపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షికోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ పూజారులు మంత్రి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి రూ. 10 లక్షల నిధులు అందజేస్తామని మంత్రి ప్రకటించారు. గ్రామంలో పద్మశాలి సేవా సంఘం నూతన భవనానికి రూ.5 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. గ్రామంలోని మహిళా సంఘాలకు గోదాం నిర్మాణం కొరకు స్థల సేకరణ చేయాలని ధర్మారం తాహసీల్దార్ ను మంత్రి ఆదేశించారు.గోపాల్ రావు పేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దూడ నర్సయ్య భార్య దూడ నర్సమ్మ ఇటీవల మరణించగా మంత్రి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదవకండి,ఇష్టపడి చదవండి


**బాల్కొండ కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ వెల్లడి**




పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్) మానసికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇష్టపడి చదవాలి అప్పుడే పరీక్షలలో మంచి ఫలితాలు వస్తాయని బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల డైరెక్టర్ విగ్నేశ్వర్,ఆకుల లక్ష్మణ్, సురేష్,రవి లు అన్నారు.ఆదివారం బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని పాండురంగ ఫంక్షన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్ష ల కోసం విద్యార్థులు సిద్ధంగా ఉండాలని,మంచి ఫలితాలను అందించాలని సూచించారు.విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికైన మహిళా వార్డు సభ్యురాలిపై సర్పంచ్ మరియు పాలకవర్గం బెదిరింపులా

**జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించిన వార్డు సభ్యురాలు...**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: మార్చి 01. పోరు తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో ఎన్నికైన మహిళా వార్డు సభ్యురాలు డి. ప్రత్యూషపై బెదిరింపులు, అవమానకర అసభ్యకరమైన మాటల ప్రవర్తన జరిగిందన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. తేదీ 23-02-2026 సాయంత్రం గ్రామ పరిధిలో జరిగిన ఘటనలో సర్పంచ్ నర్సింహా రెడ్డి మరియు తన అనుచరులు తనపై దురుసుగా, అసభ్యమైన పదజాలము బూతులు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ప్రవర్తించారని ప్రత్యూష ఆరోపించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత గౌరవం దెబ్బతిందని, ఎన్నికైన ప్రజా ప్రతినిధిగా విధులు నిర్వర్తించడంలో అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆమె తెలిపారు. ఈ విషయమై కామారెడ్డి జిల్లా ఎస్పీ గారికి లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. తనను ఓర్వలేక ఇలా మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నారు. మరియు ప్రజా ప్రతినిధిగా తనకు రాజ్యాంగ పరిరక్షణలు ఉన్నాయని పేర్కొంటూ, ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ (చీజూజ) ను ఆశ్రయించినట్లు తెలిపారు. ఆమె ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అధికారుల నుండి నివేదికలు కోరే అవకాశముందని సమాచారం. గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధుల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండటంపై స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు స్పందించి పారదర్శక విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ అమరవీరులకు నివాళులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 1 పోరు తెలంగాణ న్యూస్ :** ఆదివారం రోజు కామారెడ్డి జిల్లా మున్సిపల్ ముందున్న అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ అమరవీరుల కు నివాళు లర్పించడం జరిగింది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 ప్రారంభించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లో అమలువీరులైన మాదిగ జాతి బిడ్డలకు మార్చి 1న అమరుల దినోత్సవం గా మందకృష్ణ మాదిగ ప్రకటించి సంగతి తెలిసిందే మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి మున్సిపల్ దగ్గర అమరులఅ దినోత్సవం ఘనంగా జరపడం జరిగింది. వారి మరణాల పట్ల దీగబ్బందు వ్యక్తం చేస్తూ వారి ఆశయాలు కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట వెంకట్ రాములు కొనియాడారు వారి త్యాగాలు మరువలేని అని మాదిగలకు మాదిగ బిడ్డలకు పునర్జన్మ లాంటిద ని కొనియాడుతూ ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి బట్టల వెంకట్ రాములు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కొత్త ల.యాదగిరి ధ్యామని భూపతి కొత్తూరు. సాయిలు శైలజ రేణుక వాసు తదితరులు పాల్గొన్నారు

# ఓదెల మండలం కేజీబీవీ విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి. మార్చి.01,2026. :-** ఈనెల 20 21వ తేదీ హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియం నిర్వహించినటువంటి 2వ ఎడిషన్ రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కేజీబీవీ విద్యార్థిని జావాజీ సిరి చందన ఉషూ 39 కిలోల విభాగంలో పాల్గొని రజిత పథకం ( బ్రాంజ్ మెడల్) సాధించింది. సాధించిన విద్యార్థిని సిరి చందన ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, శాలువతో సత్కరించి అభినందించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలని తెలిపారు. పెద్దపెల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్,శిక్షణ ఇచ్చిన డ్రాగన్స్ కుంగ్ - ఫు గ్రాండ్ మాస్టర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత కొండిల్ల సదానందం,ఓదెల సర్పంచ్ కనకిరెడ్డి సతీష్, కేజీబీవీ ఎస్ ఓ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వరూపరాణి, మమత,ఉపాధ్యాయురాలుల బృందం,విద్యార్థులతల్లిదండ్రులు,తదితరులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.


## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్



**నిర్మల్ / భైంసా / మార్చ్ 01 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** ఆదివారం రోజు స్థానిక భైంసా పట్టణానికి చేందిన కాలికోట గొప్పమ్మా ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మోహన్ రావు పటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లె మోహన్ రావు పటిల్ గారు వారి యొక్క కుటుంభ సభ్యులు అయిన కాలికోట రాములు, రవీంద్ర చారీ, కాలికోట రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి కీ గల కారణాలను అడిగి తెలుసుకుని, బాధిత కుటుంబాలను ధైర్యంగా ఉండాలని తెలియజేస్తూ మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.

# అంకమ్మ తల్లి తిరునాళ్లకు కోమట్లగూడెం సిద్ధం

**మార్చి 1--5 వరకు భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు**




**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ,కోమట్లగూడెం, మార్చి 01:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవాలు మార్చి 1 నుండి 5 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. గత 28 సంవత్సరాలుగా సంప్రదాయబద్ధంగా జరుగుతున్న ఈ మహోత్సవాలు ప్రాంతీయ ఆధ్యాత్మిక వేడుకగా గుర్తింపు పొందాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం ఉత్సవ శోభతో కళకళలాడనుంది. మహోత్సవాల తొలి రోజు మహాభిషేకం, ప్రత్యేక పూజలు, స్వామివారి ఊరేగింపు నిర్వహించబడతాయి. మార్చి 2న ఉదయం తీర్థప్రసాదం, అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం స్వామివారి కళ్యాణం ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాదం, పార్కింగ్ వంటి ఏర్పాట్లు చేపట్టినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. మార్చి 3న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పాటల పోటీలు నిర్వహించబడతాయి. మార్చి 5న “డాన్స్ బేబీ డాన్స్” పోటీలు జరగనున్నాయి. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేయబడతాయి. పోటీల నిర్వహణకు అవులూరి రామిరెడ్డి, రాయల శ్రీను, వేముల జానకిరాములు సమన్వయ బాధ్యతలు చేపట్టారు. జాతర ప్రారంభోత్సవాన్ని చింతకాని సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వీరేందర్ ప్రారంభించనున్నారు. మహోత్సవాల నిర్వహణలో దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు చురుకుగా పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

